సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

శుక్రవారం, జూలై 19, 2024





# కాంగ్రెస్ మాట శిలాశాసనం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



### తొలివిడతగా రూ.లక్ష లోపు రైతు రుణాల మాఫీ

### లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. ' గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధరించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. దీనికి ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పించన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే వివిధ పథకాల కోసం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. మొత్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తాం." అని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండో విడత రుణమాఫీకి రూ.8వేల కోట్లు అవసరమని అంచనా. రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి రూ. 15వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు.



## అన్నదానం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ చెందిన రవీందర్ మనవాడు సహాస్ చంద్ర పుట్టిన రోజు సందర్బంగా సాయి బాబా ఆలయంలోని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యాక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 5వ వార్డ్ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుదీర్ రెడ్డి, తులసీ దాస్, మధుసూదన్ రెడ్డి, వీవీ రావు, నారాయణ రెడ్డి, అరవింద్, రాములు నాయక్ పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన జువ్వాడి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని 15వ వార్డులో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్ ఆడెపు కమల మధు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, దండవేని వెంకట్, ఆకుల స్వామి, భూమేష్ వార్డులోని మహిళలు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో ఇటీవల కాసుల శ్రీకాంత్ తండ్రి శ్రీనివాస్, పోచారం కాలనీకి చెందిన జెల్ల సాయిలు మరణించడంతో వారి కుటుంబాలను మాజీ మండల కోఆప్షన్ మెంబర్ డాక్టర్ హకీమ్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుల రెండు కుటుంబాలకు కలిపి రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కోటగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆనంద్,నాయకులు తెల్ల రవికుమార్, నజీర్, చోటేమియా, గురునాథ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** నేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశానుసారం గురువారం సాయంత్రం తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర, దొమ్మరి వాడాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే ఉద్దేశ్యంతోనే ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలల చే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని, యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 15 ద్విచక్ర వాహనాలు, సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చు అన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయా లని లేదా డయల్ 100 కాల్‌కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ లు సుధాకర్, శ్రీకాంత్ ,పోలీస్ సిబ్బంది , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇండోర్ స్టేడియం సీజ్

### స్థానికుల ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు చర్యలు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** సూరారం డివిజన్ పరిధి వేమారెడ్డి నగర్ లో ఈ మధ్య ఇండోర్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేశారు. ప్రారంభమైన తర్వాత అందులోనే టీ కొట్టు తో సహా ప్రారంభించారు. ఈ స్టేడియంలో ఎలాంటి అనుమతులు లేకుండా నెలకొల్పుడమే కాకుండా సమయం సందర్భం లేకుండా ఆడడం అందరికీ ఎంతో సమస్యగా మారడం జరిగింది. అక్కడికి వచ్చిన పిల్లలతో పాటు కొందరు ఆకతాయిలు సిగరెట్లు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా పిల్లల అరుపులతో శ్రద్ధ కాలుష్యం మరి ఎక్కువైంది.కాలేజీకి వచ్చి పోయే ఆడ పిల్లలతో ఆ స్టేడియం వద్ద ఉన్న ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు.ఇది గమనించిన స్థానికులు కలెక్టర్ ఆఫీస్ లో మునిసిపాలిటీ ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై కుత్బుల్లాపూర్ డిసి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి పర్యటించి ఆ స్టేడియం యజమాన్యానికి తెలియని క్లోజ్ చేయాలని హెచ్చరించారు. అయినా వారి మాటలను బేఖాతరు చేసి అలానే నడిపించారు. ఈ విషయమై డీసీ సీరియస్‌గా తీసుకొని వెంటనే అక్కడికి సంబంధించిన అధికారులను పంపి ఆ స్టేడియాన్ని మూసివేసి తాళం వేసి సీజ్ చేశారు.









## మాదకద్రవ్యాలపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో మాదక ద్రవ్యాలు పౌర సమాజంలో వాటి ప్రభావాలు పైన ఈ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులుగా కోరుట్ల సీఐ సురేష్ కుమార్, ఎస్సెలు ఈ కిరణ్ కుమార్, శ్వేతా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకంపై ప్రతి విద్యాలయాల వద్ద ప్రత్యేక నిఘా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు మోటూరి రాజు, కోటగిరి మహేష్, బూడికె శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





# ఆకాశన్నంటిన రుణమాఫీ సంబురం

## ఇచ్చిన మాట నిలుపుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది : కొలన్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్):** రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నామని, ఆ హామీని ఇవాళ అమలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్యాబినెట్ మీటింగ్ లో బిల్లుకు ఆమోదం తెలిపి 31 వేల కోట్లు కేటాయించి సుమారుగా 40 లక్షల మంది రైతులు లబ్ధి పొందే విధంగా చేసిన రేవంత్ రెడ్డికి రైతులంతా తోడుగా ఉంటారని ఆయన దీమా వ్యక్తం చేశారు. అనంతరం నిజాంపేట్ కార్యాలయంలో అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాసరెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరు శ్రీనివాసరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్ ఆవిజే జేమ్స్, సంజీవరెడ్డి, ఎండి లాయాక్, జగదిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్, పెరిక శివ, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, వెంకటేష్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, జాకీర్, రాధాకృష్ణ, బేకు శ్రీనివాస్, నిజాంపేట్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, దుండిగల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలలో పాల్గొన్న జువ్వాడి

**తెలంగాణ ప్రభ, (కోరుట్ల) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయల మేర రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణం మొత్తం



కూడా మాఫీ చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కృష్ణారెడ్డి, శశిధర్ రెడ్డి, నాయిని సురేష్, ముక్కెర లింబాద్రి, బొంబాయి రమేష్ పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కూన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని, అందులో భాగంగానే రైతు రుణ మాఫీ చేసిందనీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలాభిషేకం చేసిన కాసుల బాలరాజ్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాల వేడుకలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షులు షాహిద్, పుప్పాల శంకర్, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ సహకార సంఘాల అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి కూచి సిద్దు ఏఎంసి చైర్మన్ అబ్దుల్ అమీద్ మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ శ్రీధర్ అధికారులు మండల ఏవో శ్రీనివాసరావు ఏఈవోలు ఆస్మా బేగం గౌస్ శంకర్ సందీప్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాలగం ఆధ్వర్యంలో సంబరాలు

**తెలంగాణ ప్రభ,(తంగళ్ళపల్లి) :** తంగాళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జాలగం ప్రవీణ్ (టోనీ) మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంబరాల్లో ఆవుల, మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆమె మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయల మేర రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టి నా అనంతరంగురువారం నాడు నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఈరోజు లక్ష రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు అదేవిధంగా ఆగస్టు 15 తారీకులోపు మిగతా లక్ష రూపాయల రుణమాఫీని చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుహాసిని రెడ్డికాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మహిళా అధ్యక్షురాలు సుజాత సత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ మెదక్ జిల్లా ఎన్ ఎస్ యుఐవర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్ నర్సాపూర్ నియోజకవర్గ ఎన్ఎస్యుఐకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాయకులు అజిత్ ఆంజనేయులు చాలు ఆంజనేయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.









## దివ్యాంగుల గ్రామ కమిటీ ఎన్నిక

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని సోంపూర్ గ్రామంలో దివ్యాంగుల హక్కుల జాతీయ ఐక్యవేదిక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సదస్సు నిర్వహించి,నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుగా చిన్న గంగారం గ్రామ కార్య దర్శిగా పవర్ హనుమంతురావు, గంగాధర్ పటేల్, ఉపాధ్యక్షురాలు సావిత్రి, కార్యదర్శి గంగాసాగర్ తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా గౌరవాధ్య క్షులు ఏషాల గంగాధర్, గైని రాములు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలు పరిష్కరించ డంలో వైఫల్యం చెందాయన్నారు. ప్రధానంగా మా డిమాండ్లు ప్రతి వికలాంగుడికి ఎలాంటి షరతులు లేకుండా నెలకు రూ.6000 పెన్షన్ ఒకటవ తేదీన, సదరం క్యాంపులు నిర్వహించి సర్టిఫికెట్లు , ప్రతి వికలాంగుడికి రేషన్ కార్డులు ఇవ్వాలని వీటితోపాటు ప్రతి వికలాంగుడికి అంత్యోదయ కార్డు ద్వారా నెలకు 35 కిలోల బియ్యాన్ని ఇవ్వాలని వికలాంగులు ఇండ్లు నిర్మిం చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, వికలాంగులందరికీ ఉచిత బస్సు పాస్,ఉచిత రైల్వే పాసులు ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగ వల్ల 5% శాతం రిజర్వేషన్ కల్పించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి తదితర డిమాండ్లన్నీ పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక బోధన్ సాలూరు మండలం కార్యదర్శి సింగాడి లక్ష్మణ్ మండల అధ్యక్షుడు షేక్ నజీర్ పోతంగల్ మండల నాయకులు ఎర్రోళ్ల . శంకర్. గాండ్ల విజయ్. నీలా తుకారాం. సాయిలు, అశోక్ పాల్గొన్నారు.



## సాయిబాబాకు జువ్వాడి పూజలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** శయన ద్వాదశి పర్వది నాన్ని పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణం లోని సాయిబాబా ఆలయంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మునిసి పల్ కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడెపు కమల మధు తదితరులు ఉన్నారు.



# రోడ్లపై గుంతలకు ఓ యాప్

### ప్రభుత్వానికి హైకోర్టు సూచన

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్):** రోడ్లపై గుంతల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక యాప్‌ను ఏర్పాటు చేయవచ్చు కదా అని హైకోర్టు సూచించింది. జనం ఆ యాప్ ద్వారా తెలియజేసే ఫిర్యాదులను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకోడానికి సులభం అవుతుందని చెప్పింది. ఈ విధానం కర్ణాటకలో అమల్లో ఉన్నదని తెలిపింది. రోడ్లపై గుంతల పూడ్చివేతకు తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. రోడ్లపై గుంత లో పడి కొందరు చనిపోయారని, మ్యాన్‌హోల్స్‌లో పడి చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని, వాళ్ల కుటుంబాలకు పరిహారం చెల్లించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని అడ్వకేట్ కే అఖిల్ శ్రీగురుతేజ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె అనిల్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. వాదనల తర్వాత హైకోర్టు యాప్ ప్రతిపాదన చేస్తూ తదుపరి విచార ణను ఈ నెల 31కి వాయిదా వేసింది.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్సియల్ కళాశాలలో శ్రీ వేదలో పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ ప్రభుత్వ కళాశాల సంద ర్శించటం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాలలోని వంటగదిని ఆహార పదార్థాలు పరిశీలించారు. విద్యార్థులందరికి కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధులు పై దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహనా కల్పించారు . ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాల పరిశు భ్రత కాపాడాలని తెలిపారు. సీసనల్ వ్యాధులు కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగించటం జరిగింది, కళాశాల, పాఠశాల విద్యార్థులు అందరు ప్రతి రోజు పొడి దుస్తులు ధరించటం వలన పొరపాటున చర్మ వ్యాధులు రావు అని తడి దుస్తులు ధరించటం వలన తరచుగా ఆరోగ్య సమస్యలు, చర్మవ్యాధులు రావటం జరుగుతుంది తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని సేవించటం వలన టైఫాయిడ్, పచ్చకామెర్లు, అతిసారా, వాంతులు, విరేచనాల సమస్యలు రావు అని అవగాహనా కలిగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముబీన్ శ్రీవేద పాఠశాల కరస్పాండెంట్ తెల్ల రవికుమార్ ఆరోగ్య సూపర్వైజర్ జ్యోతి ఆరోగ్య కార్యకర్త శ్రీదేవి, కళాశాల ఏఎన్ఎం సావిత్రి, ఆశా వర్కర్ సంగీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

### నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

**తెలంగాణ ప్రభ, (నర్సాపూర్) :** రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని , అందుకోసమే అనారోగ్యం బారిన పడిన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయక నిధి నుండి ఇచ్చిన ఎల్ వో సి పత్రాలను అందజేస్తున్నామని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు, ఆయన గురువారం నాడు ,అతని నివాసంలో హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన పండుగ భాస్కర్ కుమారుడు కీ తేజకు 60 వేల ఎల్ఓసి బాండ్ పత్రాలను అందజే శారు, ఈ కార్యక్రమంలో కొన్యాల గ్రామ మాజీ సర్పంచ్ సుజాత సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె కృష్ణ, సత్యం, నర్సాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రాల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు సత్యం. తదితరులు పాల్గొన్నారు.





# గంజాయిపై అవగాహన సదస్సు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీనార్కోటిక్ డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలపై నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు కోటగిరి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సు ను ఎస్ఐ సందీప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల వలన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టము దుష్పరి మానాలను విద్యార్థులకు ఈ సదస్సులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై సందీప్ ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.